# పత్తి రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు బి కె ఎస్ వినతి



**నారాయణపేట అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలని నారాయణపేట భారతీయ కిసాన్ సంగ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. పళ్ళ బురుజు ప్రాంతానికి పత్తి అమ్ము కునే రైతులకు కేంద్ర ప్రభుత్వం పథకాలు నారాయణపేట వాసులకు అందడం పిఎం కిసాన్, పీఎం ఈజిపి, పత్తి పంట అమ్మాలన్న వ్యవసాయ కార్యాలయం నందు స్లాట్ బుక్ చేసుకున్న 20 మంది రైతులకు నిరాశ ఎదురైనట్లు వారు కలెక్టర్ కు వివరించారు. కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకంలో కూడా ఎలాంటి లబ్ధి చేకూరే అవకాశం లేదు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా, జిల్లా ఉపాధ్యక్షులు శాసమూల బాలప్ప, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్, జిల్లా ఉపాధ్యక్షులు శరణమయ్యప్ప స్వామి, జిల్లా సహకార దర్శి మల్లికార్జున్, ఓబులాపురం మైపాల్ రెడ్డి పటేల్ రంగారెడ్డి, నగర అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, ఉపాధ్యక్షులు తగు విశ్వనాథ్ రెడ్డి, గౌడుగు లక్ష్మీనారాయణ, పట్టణ కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, సింగారం నరసింహులు, తింగనోల బుగ్గప్ప, సంద్రుక లక్ష్మణ్, బాపనపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** జిల్లాలోని తెల్కపల్లి మండల పరిధిలోని గడ్డంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త శ్రీనివాసులు ఇటీవల బైక్ ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శుక్రవారం నాడు స్వయంగా గడ్డంపల్లి గ్రామానికి వెళ్లి, శ్రీనివాసులు కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి తాను అండగా ఉంటానని వారికి భరోసా కల్పిస్తూ, వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# కోట్‌పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవం



మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పెను మార్పులు తీసుకువస్తుందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య , క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం కోట్ పల్లి ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల ప్రారంభోత్సవ కార్యక్రమానికి తాండూరు శాసనసభ్యులు బి.మనోహర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కోట్ పల్లి చెరువులో మూడు రకాలతో కూడిన 10 లక్షల పై చిలుకు చేప పిల్లలను వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి మాట్లాడుతూ... ముదిరాజు కుటుంబాలు కులవృత్తిని ఆధారంగా చెరువుల్లో చేపలను పట్టుకొని తమ కుటుంబాలను పోషించుకుంటారన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని సదుద్దేశంతో ప్రభుత్వం ఉచితంగా పెద్ద ఎత్తున రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, చెరువులలో చేప పిల్లలను వదలడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను సరిగ్గా పట్టించుకోలేదని చెరువుల్లో ఎన్ని చేపలను వదిలారో కూడా లెక్కలు లేవని ఆయన అన్నారు. జిల్లాలో ఒక కోటి 29 లక్షల చేప పిల్లలను వదిలేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడం జరిగిందని దీనికి కోటి 7 లక్షల రూపాయలను వెచ్చించడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మత్స్య కారుల కుటుంబాలకు జీవనోపాధి కలిగే విధంగా 123 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. మత్స్యకారులు ఏదైనా ప్రమాదాలకు గురి అయినట్లయితే కోటి 40 లక్షల ఉచిత బీమాకు గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. మత్స్యకారుల సంఘాల్లో సభ్యత్వ సమస్య ప్రధానంగా ఉందని ఇట్టి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అన్నారు. తాండూరు నియోజకవర్గం లో శాసన సభ్యుల సహకారంతో నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని ఇందుకు ఎమ్మెల్యే గారికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాండూరు శాసన సభ్యులు బి. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 120 కోట్ల నిధులను వెచ్చించి ముదిరాజుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమ పథకాల్లో లబ్ధి పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కోట్ పల్లి ప్రాజెక్టులో ఎన్నడూ లేని విధంగా పది లక్షలకు పైగా చేప పిల్లలను వదలడంతో మత్స్యకారులకు ఆదయపరంగా లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స శాఖ కార్పోషన్ చైర్మన్ మట్టి సాయి కుమార్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్,ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, స్పోర్ట్స్ చైర్మన్ శివా రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, మత్స్య శాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్, ఏడి వెంకన్న, ఆర్డిఓ వాసుచంద్ర, జిల్లా పశుసంవర్ధక అధికారి సదానందం, బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో దానియల్, ముదిరాజ్ సంఘం జిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



**అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. కాగా గత రెండు మూడు రోజులుగా వాతావరణం లో మార్పుల కారణంగా ఆకాశం దట్టమైన మేఘాలతో కమ్ముకున్న నేపథ్యంలో స్థానిక రైతులు శివాజీ స్టేడియం ప్రాంగణంలో తమ పంటను ఆరబెడుతున్నారు. వరి పంట వేశామని, వర్షాలు పడుతున్నందున పంట నష్టం జరగకుండా అధికారులు వెంటనే స్పందించి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. పండించిన ధాన్యం నష్టపోకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ రైతులు కోరుతున్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

## జిల్లాలో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలి..కలెక్టర్ లింగ్యానాయక్



జిల్లాలో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో లైసెన్స్ సర్వేల పరీక్షల నిర్వహణ పై సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, జిల్లాలో తేదీ 26-10-2025నాడు ఆదివారము జిల్లా పరిషత్ ఉన్నత పాటశాల (బాలుర) వికారాబాద్ నందు లైసెన్సుడు సర్వేయర్ల అభ్యర్థులు 106. మరియు ఇదివరకు పరీక్ష రాసి ఫెయిల్ అయిన వారు 35 మంది అభ్యర్థులకు పరీక్ష నిర్వహించబడుతుంద నీ, పరీక్షా సమయంఉదయం 10. .00గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2. 00 గంటల నుండి 5.00 వరకు రెండవ పరీక్ష ఉంటుందని. పరీక్షకు గంట ముందే రావాలని, ఎలాంటి పొరపాట్లు జరుగ కుండ పరీక్ష నిర్వహణ సజావుగా జరిగేలా చూడాలని, అధికారులను ఆదేశించారు. ఈ సమావేశములో, జెడ్ పి హెచ్ ఎస్ ఎచ్ ఎం రాజు, ఎస్సై గిరి, ఏడి సర్వే ల్యాండ్ రామ్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**దమ్మపేట అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి 8050 /- రూపాయలు నగదును మరియు పేక ముక్కలను స్వాధీన పరుచుకోవడం జరిగింది. దీనిపై ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేయడం జరిగినది.

## గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మనందరి బాధ్యత




**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** ఆరోగ్యమే మహాభాగ్యం, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో కూచుకుళ్ల రామచంద్రా రెడ్డి కంటి ఆసుపత్రి 27వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని, వైద్యులను అభినందించి, ప్రజలకు సేవ చేయడంలో ఆసుపత్రి చేస్తున్న కృషిని ప్రశంసించారు. 27 సంవత్సరాలుగా నిరంతర వైద్య సేవలతో అనేక మంది కంటి రోగులకు వెలుగుని అందించిన ఈ సంస్థ స్థానిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం ఆసుపత్రి సిబ్బందితో కలిసి జయంతి కేక్ కట్ చేసి, పేద మరియు అవసరమైన రోగులకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, వైద్య సిబ్బంది, మండల్ ప్రెసిడెంట్ కోటయ్య, మాజీ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్‌లో భార్యను నరికి చంపిన భర్త



**వైరా అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)** ఏన్కూరు మండలం పరిధిలోని నాచారంలో భార్యను అందరికీ చంపిన సంఘటన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ప్రేమ వివాహం చేసుకున్న తాటి గోవర్ధన 32 ను భర్త రామారావు అనుమానించేవాడు ఈ విషయంపై శుక్రవారం తెల్లవారుజామున ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందని దీంతో విసుగు చెందిన రామారావు భార్యను గుడ్డలితో నరికి చంపాడని . అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో లొంగిపోయాడని గ్రామ ప్రజలు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యవసాయ పరికరాలను సబ్సిడీ ద్వారా పొందండి

### దమ్మపేట మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

**దమ్మపేట అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):** వ్యవసాయ యాంత్రీకరణ లో బాగంగా 2025 -26 సంవత్సరానికి గాను సబ్సిడీ పై రాష్ట్ర ప్రభుత్వం పలు రకాల పనిముట్లు అందచేస్తున్నాయి. ఎస్సీ,మరియు ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు ఈ అవకాశం ఉంది.5 ఎకరాల లోపు రైతులకు 50% సబ్సిడీ,5 ఎకరాల పై ఉన్న రైతులకు 40% సబ్సిడీ అందుబాటులో ఉన్నాయి. అని వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు. ఈ పథకం ద్వారా బ్యాటరీ స్ప్రేయర్లు-237, పవర్ స్ప్రేయర్లు-35, రొటావేటర్-12, పవర్ వీడర్లు-2, బ్రష్ కట్టర్-3, పవర్ టిల్లర్స్-2, మెయిజ్ షెల్లర్స్-1, స్ట్రా, సీడ్స్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్-4, డిస్క్ హారోస్,ఎంబీ ప్లఫ్, కల్టివేటర్-16 బండ్ ఫార్మర్స్-2 అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు ఫారం తో పాటు పట్ట పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు ,కుల ధృవీకరణ పత్రం,ట్రాక్టర్ కి సంబంధించిన పరికరాలు అయితే ఆర్ సి నీ అశ్వారావుపేట రైతు వేదిక నందు సంబంధిత ఏఈఓ కి అందచేయాలి , ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోగలరు. మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

## రెండు రోజులపాటు మెగా జాబ్ మేళా: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సూర్యాపేట అక్టోబర్ 24(వుదయం)** హుజూర్ నగర్ లో నేడు 25న నిర్వహించే మెగా జాబ్ మేళా మరుసటి రోజు 26తేదీ కూడా కొనసాగించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగుల నమోదు 30 వేల వరకు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు ఈ విషయం గమనించాలని మంత్రి సూచించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది, అసౌకర్యం కలవకుండా ఉండడం కోసం రెండవ రోజు కూడా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు.అభ్యర్థులకు ఎటువంటిఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంత్రి తెలిపారు.

## సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం




**బూర్గంపహాడ్ అక్టోబర్ 24 (వుదయం)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం భారత కమ్యూనిస్టు సిపిఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సారపాక కాపర్తి భవన్ లో సిద్ధపు సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి పినపాక నియోజకవర్గం కార్యదర్శి సారెడ్డి పుల్లారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వ వెంకటేశ్వర్లు హాజరై వారు మాట్లాడుతూ డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ శత వసంతాల ముగింపు వార్షికోత్సవాల సందర్భంగా ఖమ్మం నగరంలో జరిగే బహిరంగ సభకు సంబంధించి జనసమీకరణ, నిధి వసూళ్ల లక్ష్యాలను, అదేవిధంగా సభ్యత్వ నమోదు, చేర్పింపు లక్ష్యాలను పరిపూర్తి చేయడంతోపాటు రాష్ట్ర, జిల్లా స్థాయి జీప్ జాతా కార్యక్రమాలను జయప్రదం చేయాలని, ముగింపు ఉత్సవాల సందర్భంగా అన్ని మండల, గ్రామ కేంద్రాల్లో ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు అలవాల సీతారాం రెడ్డి, పేరాల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి సబ్కం నాగేశ్వరావు, మండల సీనియర్ నాయకులు లోక రెడ్డి శంకర్ రెడ్డి, కూరపాటి దాస్, నాగరాజ్, ముదిగొండ బాలకృష్ణ, దాసరి మల్సూర్, హైమావతి, గద్దల రాంబాబు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిరా బోయ



**మహబూబ్ నగర్ అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** వానాకాలం సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ధాన్యం కొనుగోలు పై వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు, ఐ కె.పి. ఏ.పి.ఎం.లు, సి సి.లు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల మానిటరింగ్ అధికారులు ,కార్యదర్శులు,పాయింట్ ఇంచార్జి లు వ్యవసాయ శాఖ ఏ.డి.లు, ఏ. ఈ. ఓ.లు, ఏ. ఓ.లు,రైస్ మిల్లర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్న దృష్ట్యా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు కొనుగోలు ప్రక్రియలో చేపట్ట వలసిన జాగ్రత్తలు,సూచనలు ఆయా శాఖల అధికారులు తెలిపిన విధంగా తప్పనిసరి పాటించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాకు 45 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్ లు వారం రోజుల్లో రానున్నాయని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ రెడ్డి, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా సహకార అధికారి శంకరాచారి,పౌర సరఫరాల సంస్థ డి. ఎం.రవి నాయక్,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్, జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి,సహకార ఆడిట్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో ఉత్తమ లక్ష్యసాధనకు మోటివేషన్ క్లాసులు



**ములకలపల్లి అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):** అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సంకల్పంతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మరియు చదువుపై ప్రేరణ కలిగించేందుకు ప్రత్యేకమైన నిపుణులచే మోటివేషన్ క్లాసులు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ములకలపల్లి మండలకేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ స్పీకర్ సురేంద్ర గారి ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థులకు ధైర్యంగా మాట్లాడటం ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను సులభమైన టెక్నిక్‌లతో గుర్తుంచుకోవటం పరీక్షల సమయంలో తడబడకుండా సమాధానా లు రాయటం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పెద్దలను గౌరవించడం సమాజంలో మారుతున్న టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవటం క్షణికావేశాలకు లోనుకాకుండా చిన్న వయసులోనే ఆత్మహత్యల వంటి తప్పుడు నిర్ణయాలకు పోకుండా ఉండటం ఆకర్షణలకు లోనై ప్రేమ వ్యవహారాల్లో పడకుండా ఉన్నతమైన లక్ష్యాలను సాధించటంపై ముఖ్యమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాండ్రప్రభాకర్ మండలనాయకులు కారం సుధీర్‌కుమార్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాలకుర్తి సునీత గారు కటికనేని ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ కల్పన, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునగాల మండల వ్యాప్తంగా కురిసిన వర్షం



**మునగాల అక్టోబర్ 24(వుదయం)** మునగాల మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో శుక్రవారం వర్షం కురిసింది. మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుంచి చిరుజల్లులతో వర్షం పడుతుండడంతో వాహనదారులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరోపక్క రైతులు వరి కోసే సమయంలో వర్షం పడటంతో ఆరుకాలం కష్టించి పండించిన పంట నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.మరో మూడు రోజులు వర్షాలు ఉన్న నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఉన్న ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల అధికారులు మండల ప్రజలకు సూచించారు.

## మహిళను బూతులు తిట్టిన కేసులో ముద్దాయిలకు రెండు సంవత్సరాల జైలు శిక్ష

**దమ్మపేట అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జె ఎఫ్ సి ఎం కోర్టు, దమ్మపేట జడ్జి బొమ్మతి భవాని క్రైమ్ నెంబర్ 49 /2018 బంవ 294(ఎ),354, 506 34 మహిళను బూతులు తిట్టిన కేసులో ఐపీసీ కేసునందుగల ముద్దాయిలైనటువంటి మారుతి సీతారాములు, రావుల రఘురాం, మారుతి వెంకటేష్ పెద్దగొల్లగూడెం గ్రామం వీరిపై నేరం రుజువు కావడం వలన వీరికి రెండు సంవత్సరాల ఏడు నెలల సాధారణ జైలు శిక్ష మరియు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ యొక్క కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న జలకం ప్రవీణ్ ఎస్ఐ, మరియు కోర్టు కానిస్టేబుల్ రాంబాబును అధికారులు అభినందించడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి



**నాగర్ కర్నూల్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి)**ప్రజలఆశయాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు జిల్లాలోని తిమ్మాజిపేట మండల పరిధిలోని పోతురెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ శాసన సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశయాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేద ప్రజల సంక్షే మం, మహిళా సాధికారత – ఇవే మా ప్రధాన లక్ష్యాలు. ఈ నమ్మకం కారణంగానే ప్రజలు ఇతర పార్టీలను విడిచి కాంగ్రెస్ వైపు వస్తున్నారు, అని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ఉండి పనిచేయాలి. ప్రతి గ్రామంలో పార్టీ బలాన్ని పెంచి, కాంగ్రెస్ పతాకాన్ని ఎగురవేయాలి. ప్రజల సేవే మా రాజకీయ ధ్యేయం, అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.. అనంతరం పోతిరెడ్డిపల్లి గ్రామంలో బిసి(చాకలి) కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ వెంకట్ రామ్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధిపై పారిశ్రామికవేత్తలతో సమావేశం



**అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)** బొల్లారం మున్సిపల్ పరిధిలోని సాయిబాబా మందిరం ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11గంటలకు మున్సి పల్ కమిషనర్ కిషన్ అధ్యక్షతన పారిశ్రామికవేత్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... పరిశ్రమల ఏజమాన్యం వెంటనే ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆస్తి పన్నులు కూడా బకాయిలు లేకుండా జరిమానాకు గురికాకుండా తక్షణమే చెల్లించాలని తద్వారా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. టి యు ఎఫ్ ఐ డి సి నిధుల ద్వారా 70 శాతం నిధులు పారిశ్రామిక వాడకే వెచ్చించి సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో మరో 15 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులు మంజూరు చేయాలని ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని త్వరలో ఈ నిధులు మంజూరు చేయించి మిగిలిన అభివృద్ధి పనులను సైతం సకాలంలో పూర్తి చేయడానికి ప్రణాళిక బద్దంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇండస్ట్రియల్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు మున్సిపల్ అధికారులు సూచించిన అంశాలను దృష్టిలో పెట్టుకొని అన్ని విధాల సంపూర్ణ సహకారం అందించి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములమవుతామన్నారు. అనంతరం అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రాయుడు బొల్లారం పారిశ్రామిక వాడలోని పరిశ్రమల యజమానులు అసోసియేషన్‌లో సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ మల్లికార్జున స్వామి ఆర్ఓ నర్సింలు వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయిబాబా మందిర ఆవరణలో చెట్లు నాటిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) శ్రీ సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలో గల శ్రీ సత్య సాయి బాబా మందిర ఆవరణలో భక్తుల ఆహ్లాదం కొరకు శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ సమితి భక్తుల అధ్వర్యంలో చెట్లు నాటడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణా రావు విచ్చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ మందిరం ఆవరణ లో చెట్లను నాటడం మంచి కార్యక్రమమని ఇట్టి కార్యక్రమాన్ని చింత అశోక్ చొరవ తీసుకొని చేయడం శుభ పరిణామం అభినందనీయమన్నారు చెట్లు నాటడం వలన ఆక్సిజెన్ ను పొందుతాం పర్యావరణాన్ని కాపాడుకుంటాం ఆలయ ప్రాంగణంసుందరంగా ఉంటుందని ఆయన తెలిపారుఇట్టి

ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు ఎంబేరి నాగభూషణం ముల్క ప్రసాద్ మచ్చ కవిత ఎంబేరి సత్యనారాయణ చింత అశోక్ మేనజింగ్ ట్రస్టీ చింత రూపలత ప్రచార కార్యదర్శి గుండెటి ఆనంద్ ట్రస్ట్ కోశాధికారి.జీవిత ట్రస్టీస్ దర్శనాల ఆనంద్ భీమానాతి వంశీధర్ ఉప్పులపు భూపతి సమితి సభ్యులు గుండెటి ప్రమీల ముల్క రాజేశం గోనే ఉమాపతి ఎడేలి రాజారాం అడ్లగడ్డ సత్యనారాయణ రామగిరి గంగాధర్ దానవేణి నరేష్ అనుమాండ్ల వెంకటరాములు ఎనుగందుల సుభాష్ రెంజర్ల నర్సయ్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలి

- పనులు సకాలంలో పూర్తి చేసి బిల్లులు పొందాలి
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) శుక్రవారం జగిత్యాల జిల్లాలోని కథలాపూర్ మండలం దుంపేట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు గ్రౌండింగ్ చేసి పనులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేసే విధంగా చూడాలని తెలిపారు ఇండ్ల నిర్మాణాలకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం 400 చదరపు అడుగుల లోపు స్థలం ఉన్నవారు జి ప్లస్ వన్ ప్రాతిపదికన ఇండ్ల నిర్మాణం చేపట్టే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ప్రజలకు తెలిపాలని అధికారులకు సూచించారు పనులు సకాలంలో పూర్తిచేసి బిల్లులు త్వరగా పొందాలని లబ్ధిదారులకు తెలిపారు అదేవిధంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక ఉచితంగా అందిస్తుందని రవాణా ఖర్చులు కూలీల ఖర్చులు లబ్ధిదారులే చెల్లించాలని తెలిపారు జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని లబ్ధిదారులు వినియోగిచుకోవాలని తెలిపారు నాణ్యత లోపించకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలనీ తెలిపారు లబ్ధిదారులతో మాట్లాడి పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్ల ప్రగతిని అలాగే పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ వారం వారం రిపోర్టు లను టార్గెట్ ప్రకారం ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని అన్ని యూనిట్స్ ఫాలో కావాలని అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఎమ్మార్వో వినోద్ కుమార్ ఎంపీడీవో శంకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

- ఉన్నత విద్య భవిష్యత్తుకు బాటలు
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్





కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) శుక్రవారం పిఎం పోషణ్ పరిశీలన లో భాగంగా కథలాపూర్ కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ విద్యార్థుల ఆరోగ్యం విద్యల పట్ల శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు అనంతరం భోజనం నిర్వహణను వంట సరుకుల నాణ్యతను స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులను ప్రభుత్వ ఆదేశానుసారం మెను ప్రకారంగా శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు విద్యాలయం చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతను పరిశీలించారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజన తీరు పట్ల కొన్ని విషయాలను తెలుసుకొని ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి డిఈఓ కే రాము తహసిల్దార్ వినోద్ కుమార్ ఎంపీడీవో శంకర్ ఎంఈఓ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులకు భూమి పూజ

- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్





జగిత్యాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం తక్కలపల్లి గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 12 లక్షల 60 వేలతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి గుల్లపేట గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 22 లక్షల 20 వేలతో సీసీ రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల తక్కల పల్లి రోడ్డు లో అతిపెద్ద సమస్య అనంతారం బ్రిడ్జి నిర్మాణం విషయంలో నిధుల మంజూరుకు కృషి చేస్తానని కేంద్ర ప్రభుత్వం ఎంపీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందన్నారు జగిత్యాల తిప్పన్న పెట్ నాలుగు వరసల రహదారి మంజూరు చేయటం జరిగిందని విమర్శలు చేసే వారికి అభివృద్ధి పనులతో సమాధానం చెప్తామనన్నారు తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు మంజూరు మహిళలకు ఉచిత బస్సు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం ఉచిత విద్యుత్ రైతు భరోసా రైతు రుణ మాఫీ ఇందిరా మహిళా శక్తి పథకం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తక్కల పల్లి నూతన బస్ స్టాఫ్ నిర్మాణం విషయం దృష్టికి వచ్చిందని పరిష్కారానికి చొరవ చూపుతానన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి మౌలిక సదుపాయాలు కల్పన కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో తహసిల్దార్ వరంధన్ మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ సందీప్ రావు నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి గడ్డం నారాయణ రెడ్డి ఎంపీఓ రవి బాబు ఏఈ రాజమల్లయ్య పొలేస్తేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మెన్ కొండల్ రావు దమ్మ సురేందర్ రెడ్డి దమ్మ రాజీరెడ్డి జక్కుల తిరుపతి గంగారెడ్డి జైపాల్ రెడ్డి లచ్చన్న నరేష్ నారాయణ కృష్ణ ములసపు మహేష్ అంజన్న సురేష్ మల్లయ్య పరశురామ్ గౌడ్ మహేష్ రాజయ్య మొగిలి మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత గాలి కుంటల వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం



మెట్ పల్లి అక్టోబర్ 24 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధ్వర్యంలో ఉచిత గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి ప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ ఆవులు గేదెలు దూడలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని టీకాలు వేయడం ద్వారా పశువులకు వ్యాధుల నుండి రక్షణ లభిస్తుంది వాటి ఉత్పాదకతలో కూడా మెరుగుదల కలుగుతుందని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి వ్యాధి వైరస్ వల్ల వచ్చే అంటువ్యాధి ఈ వ్యాధి సోకిన పశువులకు గాలి ద్వారా వ్యాప్తి చెందుతుందని ఈ టీకా వేయించడం వల్ల పాల ఉత్పత్తి తగ్గడం గర్భ స్రావం వంటివి జరగవని ఇట్లాంటి అపోహలు మాని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయంతో నిర్వహిస్తున్న ఈ ఉచిత గాలి కుంటు నివారణ కార్యక్రమాన్ని వినియోగించుకొని వ్యాధి నిర్మూలనకు తోడ్పాడలని కోరారు కావున మూడు నెలల వయస్సు దాటిన దూడలకు ఆవులు గేదెలకు టీకాలు వేయించాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ ఆత్మకూర్ పశు వైద్యాధికారి డాక్టర్ వి అశ్విని ముత్యంపేట పశు వైద్యాధికారి డాక్టర్ జి అశోక్ అలాగే పశువైద్య సహాయక సిబ్బంది రమణయ్య గంగాధర్ ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చిరంజన్ దిలీప్ మోహన్ పాడి రైతులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సురభి నవీన్ కుమార్



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి స్థానిక బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యూసుఫ్ గూడ డివిజన్ ప్రభారీ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి అక్టోబర్ 24 (వుదయం విలేఖరి) ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 45 లక్షల 5 వేల 220 రూపాయల విలువ గల 45 కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అనంతరం మెట్పల్లి పట్టణ ఎంపీడీవో కార్యాలయంలో మెట్పల్లి పట్టణ మెట్పల్లి మండలానికి సంబంధించిన 32 లక్షల 3 వేల 712 రూపాయల విలువగల ముప్పై రెండు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు అధికారులు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## కేకే మహేందర్ రెడ్డి కుమారుడు వివాహ వేడుకల్లో జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) హైదరాబాదులో శుక్రవారం సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

## పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్తదాన శిబిరం ఏర్పాటు

-మెట్ పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు





కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల సర్కిల్ పోలీసుల ఆద్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో కోరుట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మెట్ పల్లి డివిజన్ పోలీస్ అధికారి రాములు ప్రారంభించారు ఈ రక్తదాన శిబిరంలో పోలీస్ అధికారులు సిబ్బంది తో పాటు స్థానిక యువత వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు రక్తదాన చేసిన వారికి డిఎస్పి రాములు చేతుల మీదుగా పండ్లను అందజేశారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన అందరికీ అభినందనలు తెలియజేశారు శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఇట్టి రక్తదాన శిబిరాలలో సుమారు 100 యూనిట్ల రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారికి అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ ఎస్ఐ లు చిరంజీవి శ్రీధర్ రెడ్డి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ మంచాల కృష్ణ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు శుక్రవారం కథలాపూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి రెవెన్యూ రికార్డులను పరిశీలించారు భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి ఎంత మందికి నోటీసులు ఇచ్చారు క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను తహసీల్దార్ ను అడిగి తెలుసుకున్నారు నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు దరఖాస్తులు తిరస్కరణ అయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు సాదా బైనామా పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని వెంట వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్ర స్థాయిలో నిశిత పరిశీలన జరపాలని ఆదేశించారు మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సకాలంలో సర్టిఫికెట్లు ప్రజలకు అందించవలనిందిగా అధికారులను ఆదేశించారు ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి ఎమ్మార్వో వినోద్ కుమార్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మొక్కజొన్న కొనుగోలు ను వేగవంతం చేయాలి

- భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు అరకొరగా ఏర్పాటు చేసిన ఈ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలను వేగవంతం చేయాలని మరిన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 2025 రోజుల క్రితమే మొక్కజొన్న రైతుల వద్ద విక్రయించడానికి సిద్ధంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ అలసత్వం వల్ల ఇప్పటి వరకు కొనుగోలు ప్రారంభించకపోవడం చాలా బాధాకరం ప్రారంభించిన సెంటర్లలో గన్ని సంచుల కొరత ఉన్నది వెంటనే గన్ని సంచులను సప్లై చేసి కొనుగోలు వేగవంతం చేయాలని అదేవిధంగా ఎక్కువ కొనుగోలు కేంద్రాలను డీసీఎంఎస్ పిఏసిఎస్ ల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతులు దళారుల చేతిలో మోసపోవడం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 2400 రూపాయలు ఉండగా దళారులు కేవలం 1900 రూపాయల నుండి 2000 రూపాయలకు క్వింటాలు చొప్పున కొనుగోలు చేస్తున్నారని దానివల్ల రైతులు నష్టపోవడం జరుగుతుందని వెంటనే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందని ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు కలెక్టర్లు చొరవ తీసుకొని కొనుగోలు కేంద్రాలను ఎక్కువగా ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా రైతులకు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు కథలాపూర్ మండలంలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసినా మండలంలో రైతులకు అందుబాటూ లో ఉండడం లేదు అన్ని గ్రామాలలో మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారమన్నారు ఈ విలేకరుల సమావేశంలో రైతు నాయకులు ఏనుగు తిరుమల్ రెడ్డి పాల్గొన్నారు

## ఆలయ జీర్ణోద్ధరణ ఉత్సవాలు

ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని రేగుంట గ్రామంలో పురాతన ఆంజనేయస్వామి ఆలయ జీర్ణోద్ధరణ ఉత్సవాలలో చివరి రోజైన శుక్రవారం మూర్తి ప్రాణ ప్రతిష్ట హోమం తదితర కార్యక్రమాలను నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాద వితరణ చేపట్టారు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానంద చారి మాజీ సర్పంచ్ ముద్దం రాజేందర్రెడ్డి మాజీ ని టి సంఘం అధ్యక్షులు ఏనుగు రాజారెడ్డి దండిక రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు దండికే బుచి రాములు మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి కాటి పెల్లి రవీందర్ రెడ్డి పన్నాల అంజయ్య ఎడమల శిశుపాల్ రెడ్డి నిమ్మల జలంధర్ భూమాగౌడ్ పొన్నం రామాగౌడ్ బొమ్మెన మహేష్ అర్చకులు శ్రీపెరంబదూరు కిరణ్ విశ్వబ్రాహ్మణ సంఘం గ్రామ అధ్యక్షులు ఇనుగుర్తి వినోద్ విడిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన జగిత్యాల ఎస్ఎం అకాడమీ విద్యార్థులు



జగిత్యాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ రాష్ట్ర స్థాయి పోటీలలో జగిత్యాలకు చెందిన గోపు మణిదీప్ రెడ్డి బిడిగే అభిరామ్ మోక్షప్రద అండర్ 17 విభాగంలో అత్యంత ప్రతిభ కనబరచి నవంబర్ నెలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర%అ%స్థాయి పోటీలకు ఎంపికయ్యారు అంతేకాకుండా జోనల్ స్థాయిలోనే జగిత్యాల జిల్లా ఓవరాల్ సెకండ్ ఛాంపియన్ గా నిలిచి జగిత్యాల జిల్లా ప్రజలు గర్వపడే విధంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎస్ఎం అకాడమీ జనరల్ సెక్రటరీ కోచ్ పోడేటి శ్రీకాంత్ తో పాటు జగిత్యాల జిల్లా ఎస్ఎం టేబుల్ టెన్నిస్ అకాడమీ సభ్యులు ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు

# బాధితున్ని పరామర్శించిన డాక్టర్ రఘు



కోరుట్ల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామానికి చెందిన నత్తి లక్ష్మణ్ ఇటీవల యాక్సిడెంట్ అయి చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న లక్ష్మణ్ ను శుక్రవారం వారి స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రఘు

# సమాజాభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సంఘ బలోపేతానికి పునరంకితం

తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు




హైదరాబాద్ అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) సమాజ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బ్రాహ్మణ సంఘం మరింత బలోపేతానికి పునరంకితమౌదామని తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు పిలుపునిచ్చారు శుక్రవారం హైదరాబాద్ లోని నాగోల్ బండ్లగూడ రాజీవ్ సద్భావన లో తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు అధ్యక్షతన జరిగిన సమావేశ%శీ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కానాల శ్యాంసుందర్ రావు సమన్వయంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నూరి లక్ష్మీనరసింహారావు కోశాధికారి ఉరే ప్రసాద్ రావు సహ కోశాధికారి గూడ రాజేశ్వరరావు ఉపాధ్యక్షులు చెన్నూరి రాధాకృష్ణన్ రావు మీడియా ఇంచార్జి మంత్రి ప్రగఢ శ్రీకాంత్ ప్రచార కార్యదర్శి గూడ జయరాం సమావేశంలో రాష్ట్ర స్థాయి కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల వారీగా బ్రాహ్మణ సంఘ కార్యవర్గాల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని బ్రాహ్మణ బంధువుల కోసం వివిధ సేవా కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సమాజ అభివృద్ధి దిశగా సంఘాన్ని విస్తరించి మరింత బలోపేతం యువత బ్రాహ్మణ సాంస్కృతిక వారసత్వం సాంప్రదాయాలు సేవా భావం పట్ల అవగాహన పెంపొందించాలని సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెలలో భువనగిరి లో "కార్తీక వన సమారాధన" కార్యక్రమాన్ని బ్రాహ్మణ సంఘాల సమన్వ యంతో నిర్వహించేందుకు నిర్ణయాలు తీసుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ భవిష్యత్తు సేవా సాంస్కృతిక కార్యక్రమాలు సామాజిక సేవా ప్రాజెక్టుల రూపకల్పన శ్రీకారం చుట్టాలని సమాజ ఐక్యత సేవా స్ఫూర్తి అభివృద్ధి కోసం అంతా కదం తొక్కి ముందుకు కదలి రావాలని పిలుపు నిచ్చారు టీబీఎస్ఎస్ లక్ష్యాలు ఆదేశాలు సేవా కార్యక్రమాల అమలులో ఐక్యంగా కృషి చేసేందుకు సంకల్పం తీసుకోవాలని పేర్కొన్నారు

# త్రాగునీటి సమస్యల పరిష్కారానికై అమృత్ 2.0

- అమృత్ 2.0 పథకంతో మున్సిపాలిటీల అభివృద్ధి
- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాజ గౌడ్





జగిత్యాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) అమృత్ 2.0 పథకం తెలంగాణలో నీటి సరఫరా మురుగు నీటిని మెరుగుపరిచడానికి ఉద్దేశించిన జాతీయ పథకం అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారు శుక్రవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో జెడి అశ్విని డిటిసిపీ ఏడి జ్యోతి సంబంధిత అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి రాజ గౌడ్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (ఏ ఎం ఆర్ యు టి) పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నిరంతరాయంగా నీటి సరఫరాను అందించాలని మురుగునీటి శుద్ధి పారుదల వ్యవస్థలను మెరుగుపర్చి పట్టణ జీవన ప్రమాణాలను పెంపొందించాలనే అమృత్ 2.0 పథకం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం సయుక్తంగా అమృత్ 2.0 పథకం ప్రాజెక్టును నిర్వహిస్తున్నాయని ఈ పథకాన్ని సక్రమంగా వినియోగించుకున్నట్లయితే పచ్చదనం బహిరంగ ప్రదేశాలను పార్కులను అభివృద్ధి చెంది పట్టణాల సౌకర్యాల విలువలు పెరుగుతాయాని తెలిపారు దేశంలోని నగరాలను పట్టణాలను స్వయం సమృద్ధిగా నీటి సురక్షిత పట్టణ కేంద్రాలుగా మార్చే దిశగా ఈ పథకం ముందుకు సాగుతుందని దాదాపు 500 నగరాల్లో మురుగు నీటి పారుదల సెప్టేజ్ నిర్వహణ యొక్క సార్వత్రిక కవరేజ్ నీటి వనరుల పునరుజీవనం పచ్చని ప్రదేశాల అభివృద్ధి వంటి కీలక రంగాలపై దృష్టి సారించగా పట్టణ మౌళిక నదుపాయాలను ఆధునీకరించడం నీటి భద్రతను పెంచడం అమృత్ 2.0 లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు జిల్లాలోని మున్సిపాలిటీల పరిధి లో గల చెరువులు నాళాలను సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుంటూ మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు చెరువుల యొక్క ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ పరిధిలను నిత్యం పరిశీలించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మనందరి బాధ్యత

నాగర్ కర్నూల్ అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి)

ఆరోగ్యమే మహాభాగ్యం, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం మనందరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్

కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో కూచుకుళ్ల రామచంద్రా రెడ్డి కంటి ఆసుపత్రి 27వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు

ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని, వైద్యులను అభినందించి, ప్రజలకు సేవ చేయడంలో ఆసుపత్రి చేస్తున్న కృషిని ప్రశంసించారు. 27 సంవత్సరాలుగా నిరంతర వైద్య సేవలతో అనేక మంది కంటి రోగులకు వెలుగుని అందించిన ఈ సంస్థ స్థానిక ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం మనందరి బాధ్యత అని అన్నారు

అనంతరం ఆసుపత్రి సిబ్బందితో కలిసి జయంతి కేక్ కట్ చేసి, పేద మరియు అవసరమైన రోగులకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,వైద్య సిబ్బంది , మండల్ ప్రెసిడెంట్ కోటయ్య ,మాజీ కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిరాదరిస్తున్న కన్న కూతురు

- సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ను ఆశ్రయించిన వృద్ధురాలు



జగిత్యాల అక్టోబర్ 24 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రాండ్ల గంగరాజు అనే వృద్ధురాలిని ఆమె కూతురు సుమలత నిరాదరిస్తూ తిట్టి కొట్టి ఇంట్లోంచి గెంటివేసిందని జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది తన భర్తను మభ్యపెట్టి ఒక ఎకరం 36 గుంటల భూమిని తమ కూతురు సుమలత తన కొడుకు పేరిట గిఫ్ట్ డీడి చేయించుకుందని అట్టి డీడి రద్దు చేయాలని రోదిస్తూ విలేకరుల తో చెబుతూ ఆవేదన వ్యక్తం చేసింది ఈ మేరకు ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేయగా ఆ కూతురు పై వయోవృద్ధుల రక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి ప్రతినిధులు విశ్వనాథం ప్రకాష్ రావు విజయలక్ష్మి రాధ తదితరులు పాల్గొన్నారు

# కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం

– ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి

కావలి ,అక్టోబర్ 24(వుదయం ప్రతినిధి): కర్నూలు శివార్లలోని చిన్న టేకూరు వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్న పిల్లల సహా 19 మంది సజీవ దహనం కాగా 27 మంది సురక్షితంగా బయటపడ్డారు.అందులో ఒకే కుటుంబానికి చెందిన 4 గురు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం చాకలకొండ పంచాయతీ పరిధిలోని గొల్లవారి పల్లెకు చెందిన రమేష్, అనూషతో సహా వారి ఇద్దరు చిన్నారులు మున్విత,మనీష్ తో సహా ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందటం అత్యంత బాధాకరం అని ఎమ్మెల్యే దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి

